టెన్త్ పరీక్షలపై నేడు కలెక్టర్ సమీక్ష

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 26: పదో తరగతి పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయడం, విద్యాశాఖలో అమలవుతున్న కార్యక్రమాలను పర్యవేక్షించడం కోసం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. ఖమ్మంలోని నూతన కలెక్టరేట్‌లో జరిగే ఈ ఎంఈవోలు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉయ్ కెన్ లెర్న్ స్కూల్స్ ఇంగ్లిష్ టీచర్లు హాజరుకావాలని విద్యాశాఖ ఆదేశించింది. మధ్యాహ్నం 2 గంటల నుంచి నిర్వహించే ఈ సమావేశంలో 11 అంశాలపై సమీక్షించేందుకు విద్యాశాఖ అజెండా రూపొందించింది. ప్రధానంగా ఎస్ఏ-1 ఫలితాల విశ్లేషణ, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక, అదనపు తరగతుల నిర్వహణ, టెన్త్ విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశాల మినిట్స్, గైర్హాజరుపై చేపట్టిన చర్యలు, స్లిప్ టెస్టుల నిర్వహణ, 2023-24 టెన్త్ ఫలితాలపై పాఠశాలల వారీ విశ్లేషణ, ఉయ్ కెన్ లెర్న్ ఇంగ్లిష్ అమలు, కిచెన్ గార్డెన్, హాజరు శాతం వంటి అంశాలపై సమీక్షించనున్నారు. అజెండాలోని అంశాలకు సంబంధించిన నివేదికలతో సమావేశానికి హాజరుకావాలని ఎంఈవోలు, హెచ్ఎంలకు డీఈవో సోమశేఖర శర్మ సూచించారు.

మధిర: మధిర కోర్టులో ప్రతిజ్ఞ చేస్తున్న న్యాయవాదులు, సత్తుపల్లి: అంబేద్కర్‌కు నివాళి అర్పిస్తున్న బెటాలియన్ అధికారులు, రఘునాథపాలెం: గిరిజన గురుకులంలో..

ఎర్రుపాలెం: అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న నాయకులు

'ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని గౌరవించాలి'

భారత రాజ్యాంగ దినోత్సవాన్ని జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలల్లో మంగళవారం నిర్వహించారు. తొలుత బీఆర్ అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ దేశానికి దిశ దశ నిర్దేశం చేసే భారత లిఖిత రాజ్యాంగ ప్రవేశిక దినమని, రాజ్యాంగం మనకు ప్రసాదించిన హక్కులు మనకు సంక్రమించిన రోజు అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని గౌరవించాలన్నారు. భారత రాజ్యాంగ వార్షికోత్సవం సందర్భంగా ఖమ్మం మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. పలు పాఠశాలల్లో 'రాజ్యాంగం సమానత్వం' అంశంపై వ్యాసరచన పోటీలు, 'భారత రాజ్యాంగం ప్రత్యేకతలు' అంశంపై ఉపన్యాస పోటీలు, క్విజ్ పోటీలు నిర్వహించారు.

- నమస్తే నెట్‌వర్క్

పెనుబల్లి: వ్యాసరచన పోటీల్లో విద్యార్థులు, తిరుమలాయపాలెం: జల్లేపల్లిలో బీఆర్ఎస్ నాయకులు, ఖమ్మం ఎడ్యుకేషన్: రెజోనెన్స్ వీడీవోస్ స్కూల్ ఆధ్వర్యంలో..

మంగళ కరంగా మహారుద్ర యాగం

ఖమ్మం/ఖమ్మం సిటీ, నవంబర్ 26: నగరంలోని మమత రోడ్డులో సహస్ర చం డీ సహిత మహారుద్ర యాగం మంగళకరంగా కొనసాగుతున్నది. వేదపండితుల మంత్రోచ్ఛారణలు, ధూప దీప నైవేద్యాలతో వేదిక వద్ద ఆధ్యాత్మిక ఉట్టి పడుతోంది. రెండో రోజు రాత్రి బగళ, ప్రత్యంగిరా, వారాహి, శ్రీ విద్య విశేష హోమాలను ముగించారు. మంగళవారం ఏకాదశిన ఉదయం గోపూజ హనుమాన్ చాలీసాతో ప్రారంభించారు. చండీ హవనం, ధన్వంతరి, మహా సుదర్శన హోమం సౌం దర్య లహరి, నీరాజన మంత్ర పుష్పాలతో క్రతువు పూర్తి చేశారు. సాయంత్రం 6 గంటలకు రుద్ర హోమం, విశేష హోమాలు, మహాలింగార్చన, చతుర్వేద స్వస్తి వంటి కార్యక్రమాలు నిర్వహించారు. మరో మూడు రోజులపాటు యాగం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. యాగబ్రహ్మ రాజోలు భాను రవికిరణ్ శర్మ, దండ్యాల లక్ష్మణ్‌రావు దంపతులు, గుర్రం మురళీ దంపతులు, వెంపటి సత్యనారాయణ దంపతులు, స్తంభాద్రి బ్యాంక్ చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

యాగశాల వద్ద భక్తి శ్రద్ధలతో భక్తులు

అయ్యప్ప మాలధారుల ఇరుముడులు

కూసుమంచి, నవంబర్ 26: స్థానిక శివాలయంలో అయ్యప్ప స్వాములు ఇరుముడుల కార్యక్రమంలో రెండో రోజుల మంగళవారం జరిగింది. శివాలయం పీఠంలో 20మంది, శ్రీనివాస రెడ్డి ఇంటి వద్ద పీఠంలో 25 మంది ఇరుముడిని గురుస్వాములు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో పూజలు జరిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. నగర సంకీర్తనలో ఊరేగింపుగా శబరిమలైకు బయలు దేరారు. ఖమ్మంలో స్వాములకు కొక్కొరేణి శ్రీను భిక్ష, అప్పాహారాన్ని ఏర్పాటు చేశారు.

అయ్యప్పల ఇరుముడుల్లో స్వాములు

'ఎస్‌బీఐటీ'లో ఎంబార్క్ ప్రెషర్స్‌డే వేడుకలు

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 26: నగరంలోని ఎస్‌బీఐటీ అటానమస్ ఇంజినీరింగ్ కళాశాలలోని నూతన విద్యార్థుల ప్రెషర్స్‌డే వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు ఆహ్వానం పలుకుతూ సీఎస్ఈ సీనియర్ విద్యార్థులు ఎంబార్క్ పేరుతో నిర్వహించిన ఈ వేడుకలు సందడిగా సాగాయి. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ.. మనిషి జీవితంలో విద్యార్థి దశ ఎంతో ప్రాముఖ్యమైనదని గుర్తుచేశారు. విద్యార్థి ఎదుగుదలను, పతనాన్ని ఈ దశ నిర్ణయిస్తుందని వివరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్ జీ.ధాత్రి, ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కళాశాల చైర్మన్

గ్రానైట్ ట్రేడర్లు, మార్కర్ల వనసమారాధన

రఘునాథపాలెం, నవంబర్ 26: ఖమ్మం గ్రానైట్స్ ట్రేడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్ బాధ్యుల కార్తీక వనసమారాధన కార్యక్రమంల ఖమ్మంలోని చెరుకూరి వారి మామిడితోటలో మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నూనావత్ కిషన్ మాట్లాడుతూ.. అసోసియేషన్ బాధ్యుల్లో ఐక్యతను పెంచేందుకు కార్తీక మాసం సందర్భంగా ఈ వన భోజనాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా అసోసియేషన్ బాధ్యులు ఆటపాటలతో సందడిగా గడిపారు. అసోసియేషన్ బాధ్యులు వెంపటి పేందర్, అదాలత్ నరేందర్, జానీ పాషా, కే.గిరి, బూర్ల కృష్ణ, నవీన్‌కుమార్, నర్సింహారావు, గోవింద్, భద్రం, రామ్మూర్తి, సైదులు, వెంకటేశ్వర్లు, దిలీప్, శ్రీను, స్వామి తదితరులు పాల్గొన్నారు.

కార్తీక వనమహోత్సంలో గ్రానైట్ ట్రైడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్ బాధ్యులు

'విదేశీ విద్య కోసం మైనార్టీ విద్యార్థులకు శిక్షణ'

మామిళ్లగూడెం, నవంబర్ 26: విదేశాలకు వెళ్లి చదువుకోవాలనుకునే మైనార్టీ (ముస్లిం, క్రైస్తవ, సిక్కు, జైన్, పార్సీ, బౌద్ధ) విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి కస్తాల సత్యనారాయణ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఐఈఎల్‌టీఎస్, జీఆర్ఈ, టోఫేల్ పరీక్షలకు హైదరాబాద్‌లోని తెలంగాణ మైనార్టీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఆసక్తి, అర్హత గల మైనార్టీ విద్యార్థులు ఈ నెల 30లోగా హైదరాబాద్‌లోని కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని సూచించారు.

ఖమ్మంలో రేపు జాబ్ మేళా

మామిళ్లగూడెం, నవంబర్ 26: జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగాలు కల్పించేందుకు ఈ నెల 28న ఖమ్మంలోని ప్రభుత్వ ఐటీఐలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్వగ్రాం ఫైనాన్స్ కంపెనీలో 20 పోస్టులు, సికింద్రాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో 25 పోస్టులు, జీడీఏ నర్సింగ్ అసిస్టెంట్‌లో 10 పోస్టుల కోసం ఈ జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పూర్తి వివరాలకు 8247255859 నెంబరులో సంప్రదించాలని కోరారు.

200 మంది విద్యార్థినులకు యూనిఫాం వితరణ

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 26: ఖమ్మం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలోని 200 మంది విద్యార్థినులకు రోటరీ క్లబ్ బాధ్యులు యూనిఫామ్ అందజేశారు. కళాశాలలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ పాల్గొని వరద బాధిత, పేద కుటుంబాలకు చెందిన విద్యార్థినులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, దానిని సాధించేందుకు పట్టుదలతో కృషి చేయాలని సూచించారు. డీఐఈవో రవిబాబు, రోటరీ క్లబ్ పీడీజీ మల్లాది వాసుదేవ్, కాళ్ల పాపారావు, వెంకటేశ్వరరావు, హరి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

క్లినికల్ అప్రెంటీస్‌షిప్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 26: ఇంటర్మీడియట్ ఎంపీహెచ్‌డబ్ల్యూ (ఫిమేల్) ఒకేషనల్ కోర్సుల్లో ఉత్తీర్ణులైన విద్యార్థినులకు ఒక సంవత్సరం క్లినికల్ అప్రెంటీస్ షిప్ శిక్షణను ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అందించనున్నట్లు డీఐఈవో కే.రవిబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణకు ఎంపికైన వారు రూ.వెయ్యి ఫీజును డీడీ రూపంలో చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆసక్తి గల విద్యార్థినులు ఈ నెల 29లోగా దరఖాస్తులు అందజేయాలని సూచించారు.

కుక్ పోస్టుల దరఖాస్తుకు 29 చివరి గడువు

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 26: ఖమ్మం అర్బన్ కేజీబీవీలో హెడ్ కుక్ పోస్టు భర్తీ కోసం కాంట్రాక్ట్ పద్ధతిలో అర్హులైన మహిళల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈవో శైలజాలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వారు ఈ నెల 29లోగా ఖమ్మం అర్బన్ కేజీబీవీలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

క్రీడా పోటీల్లో ప్రైవేట్ స్కూళ్ల విద్యార్థుల ప్రతిభ

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 26: వివిధ క్రీడా పోటీల్లో నగరంలోని పలు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ప్రతిభ చూపినట్లు ఆయా స్కూళ్ల యాజమాన్య బాధ్యులు మంగళవారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు.

శ్రీచైతన్య విద్యార్థులు..

తమ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి క్రీడల పోటీల్లో సత్తా చాటి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు శ్రీచైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ శర్మ తెలిపారు. అండర్-14లో కబడ్డీ, కరాటే, వాలీబాల్ పోటీల్లో తమ విద్యార్థులు జాతీయస్థాయికి ఎంపిక కావడం అభినందనీయమని ఆ పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ పేర్కొన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య, డీజీఎం చేతన్‌మాధుర్ అభినందించారు.

విద్యార్థులతో పాఠశాల చైర్మన్, ఉపాధ్యాయులు

న్యూవిజన్ విద్యార్థి..

తమ పాఠశాల విద్యార్థి వీరవర్ధన్ కొరివి టెన్నిస్ అండర్-14లో బాలుర రాష్ట్ర జట్టులో స్థానాన్ని సాధించినట్లు న్యూవిజన్ పాఠశాల ప్రిన్సిపాల్ మైఖేల్ తెలిపారు. జిల్లాస్థాయిలో ప్రతిభ కనబర్చి రాష్ట్ర జట్టులో స్థానం పొందిన సదరు విద్యార్థిని పాఠశాల చైర్మన్ సీహెచ్ జీకే ప్రసాద్, అకాడమిక్ డైరెక్టర్ సీహెచ్ కార్తీక్, ఉపాధ్యాయులు అభినందించారు.

ఖమ్మం అదనపు డీసీపీ (శాంతిభద్రతలు)గా వెంకట్రావు

మామిళ్లగూడెం, నవంబర్ 26: రాష్ట్ర వ్యాప్తంగా అదనపు ఎస్పీ క్యాడర్ పోలీస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా ఖమ్మం పోలీస్ కమిషనరేట్ అదనపు డీసీపీ (లా అండ్ ఆర్డర్)గా జీ.వెంకట్రావును నియమిస్తూ డీజీపీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. ప్రస్తుతం ఖమ్మంలో పనిచేస్తున్న అదనపు డీసీపీ (లా అండ్ ఆర్డర్) జీ.ప్రసాద్‌రావును హైదరాబాద్ సిటీ ట్రాఫిక్‌కు బదిలీ చేశారు. ఖమ్మం కమిషనరేట్‌కు నియమితులైన వెంకట్రావు హైదరాబాద్‌లోని ఆర్‌బీవీఆర్‌ఆర్ టీజీపీఏ అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. అదే విధంగా భద్రాద్రి అదనపు ఎస్పీ (ఆపరేషన్స్)గా పనిచేస్తున్న టీ.సాయిమనోహర్‌ను సైబరాబాద్ మాధాపూర్ ట్రాఫిక్ అదనపు డీసీపీగా బదిలీ చేశారు. ఆ స్థానంలో ఇంకా ఎవరినీ నియమించలేదు.

లారీ డ్రైవర్ ఆత్మహత్య

మామిళ్లగూడెం, నవంబర్ 26: జీవితంపై విరక్తి చెందిన ఓ లారీ డ్రైవర్ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఖమ్మం నగరంలో మంగళవారం చోటు చేసుకుంది. త్రీటౌన్ పోలీసుల కథనం ప్రకారం.. కామేపల్లి మండలం మర్రిగూడేనికి చెందిన కొండా రామారావు (40), అతడి భార్య ఆర్లేళ్ల క్రితం విడిపోయారు. అప్పటి నుంచి అతడు ఖమ్మంలో ఉన్న లారీ ఆఫీసులోనే ఉంటున్నాడు. సోమవారం రాత్రి వరకు అక్కడ ఉన్నవారితో మాట్లాడాడు. మంగళవారం లారీ ఆఫీస్ ప్రాంగణంలో ఉన్న చెట్టుకు ఉరి వేసుకు నివేలాడుతుండడాన్ని అక్కడి డ్రైవర్లు, సెక్యూరిటీ గార్డులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. వారు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి తండ్రి సైదయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రమేశ్ తెలిపారు.

డేటా ఎంట్రీని సక్రమంగా పూర్తి చేయాలి

ఎర్రుపాలెం, నవంబర్ 26: సమగ్ర ఇంటింటి సర్వే డేటా ఎంట్రీని సక్రమంగా పూ ర్తి చేయాలని అదనపు కలెక్టర్ శ్రీజ అన్నారు. ఎర్రుపాలెం స్త్రీశక్తి భవనంలో తహసీల్దార్ ఎం ఉషాశారద ఆధ్వర్యంలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియను మంగళవారం పరిశీలించి మాట్లాడారు. ఎంట్రీలో తప్పులు లేకుండా నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎం ఉషాశారద, ఎంపీడీవో సురేందర్‌నాయక్, ఆర్ఐ రవి, సిబ్బంది పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: డేటా ఎంట్రీని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీజ

కుల గణన డేటా ఎంట్రీ తనిఖీ..

కూసుమంచి, నవంబర్ 26: కూసుమంచి మండల పరిషత్ కార్యాలయంలో చేపడుతున్న కుల గణన డేటా ఎంట్రీని డీపీవో తనిఖీ చేశారు. తప్పులు లేకుండా ఎంట్రీ చేయాలని ఆపరేటర్లకు సూచించారు. ఎంట్రీలో చిన్న తప్పు దొర్లినా సమస్యలు వస్తాయన్నారు. కార్యక్రమంలో డీఎల్‌పీవో రాంబాబు, ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీఈవో రామచందర్‌రావు, ఈసీ కరుణ, పంచాయతీ కార్యదర్శి నీరజ తదితరులు పాల్గొన్నారు.

మోసపూరిత లావాదేవీలపై జాగ్రత్తగా ఉండాలి

ఖమ్మం వ్యవసాయం, నవంబర్ 26: మోసపూరిత లావాదేవీల పట్ల జాగ్రత్తగా ఉండాని ఎస్‌బీఐ రీజినల్ మేనేజర్ లింగస్వామి సూచించారు. ఖమ్మం టీటీడీ సీలో మంగళవారం నిర్వహించిన బ్యాంకు ఉద్యోగులు, ఖాతాదారుల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. బ్యాంకు లావాదేవీల పట్ల నిత్యం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం 'బ్యాంకింగ్‌రంగ ఆవశ్యకత - ఖాతాదారులకు కల్పిస్తున్న సదుపాయాలు - నూతన ఆవిష్కరణలు - డిజిటల్ లావాదేవీలు' అనే అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. చీఫ్ మేనేజర్ వెంకటేశ్వర్లు, శివకుమార్, బ్యాంకు ఖాతాదారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎస్‌బీఐ ఆర్ఎం లింగస్వామి

ప్రపంచ, దేశ రాజకీయాల్లో కమ్యూనిస్టులే ప్రత్యామ్నాయం

పెనుబల్లి, నవంబర్ 26: నేడు ప్రపంచ, దేశ రాజకీయాల్లో కమ్యూనిస్టులే ప్రత్యామ్నాయమని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం మండలంలోని వీఎం బంజరలో గల సప్తగిరి ఫంక్షన్‌హాల్‌లో (మోరంపూడి పుల్లారావునగర్)లో జరిగిన సీపీఎం సత్తుపల్లి డివిజన్ 13వ మహాసభలో ఆయన మాట్లాడారు. దేశంలో ఇటీవల కొన్ని రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో సీపీఎం అభ్యర్థులను గెలిపించారని తెలిపారు. 19 మందితో నూతన డివిజన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తల్లాడ మండలంలోని కుర్నవల్లి గ్రామానికి చెందిన శీలం సత్యనారాయణరెడ్డిని మహాసభ సత్తుపల్లి డివిజన్ నూతన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. తొలుత పార్టీ జెండాను మామిళ్ల వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు చలమాల విఠల్‌రావు, మాచర్ల భారతి, మోరంపూడి పాండురంగారావు, జాజిరి శ్రీనివాస్, మాదినేని రమేశ్, గాయం తిరుపతి రావు, పాకలపాటి ఝాన్సీ, నల్లమల అరుణ్‌ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హామీల కోసం ఉద్యమించాలి

తిరుమలాయపాలెం, నవంబర్ 26: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేవరకు గ్రామస్థాయిల్లో ఉద్యమాలు నిర్వహించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండి రమేశ్ పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని హైదర్‌సాయిపేటలో జరిగిన పార్టీ మండలస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది గడిచిన హామీలను అమలు చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. సమావేశంలో నాయకులు షేక్ బషీరుద్దీన్, కొమ్ము శ్రీను, అంగిరేకుల నర్సయ్య, కొలిచలం స్వామి, బింగి రమేశ్, పద్మనాభుల సుధాకర్ పాల్గొన్నారు.

వీవీ పాలెంలో అయ్యప్పల ఇరుమళ్లు

గురుస్వామిని సన్మానిస్తున్న అయ్యప్ప భక్తులు

రఘునాథపాలెం, నవంబర్ 26: శ్రీహరిహర సుతుడు అయ్యప్ప స్వామి దీక్షను 41రోజులపాటు నిష్ఠతో ఆచరించిన 20 మంది అయ్యప్ప భక్తులు.. ఇరుముడితో శబరిమల యాత్రకు బయలుదేరారు. మండలంలోని వీ వీ వెంకటాయపాలెంలోని స్వామివారి పీఠంలో మంగళవారం ఇరుముడి పూజలు నిర్వహించారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

కారేపల్లి, నవంబర్ 26: సీసీఐ కొనుగోలు కేంద్రంలో పత్తి రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఇల్లెందు వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు అన్నారు. కారేపల్లిలోని సీసీఐ కేంద్రాన్ని మంగళవారం ఆయన సందర్శించి మాట్లాడారు. కొంతమంది దళారులు సీసీఐ నిర్వాహకులపై దాడులకు పాల్పడే ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. రైతులు నేరుగా తమ పంటను సీసీఐ కేంద్రంలో అమ్ముకోవాలన్నారు. ఆయన వెంట ఏఎంసీ కార్యదర్శి సుచిత్ర, నరేశ్ ఉన్నారు.

రోడ్డు పనులు చేపట్టాలని ఆందోళన

ముదిగొండ, నవంబర్ 26: ముదిగొండ- న్యూలక్ష్మీపురం రోడ్డు పనులు వెంటనే చేపట్టాలని న్యూ లక్ష్మీపురం గ్రామస్తులు మంగళవారం ఆందోళన చేపట్టారు. ఈ రోడ్డు పనులు జనవరిలో ప్రారంభించి అసంపూర్తిగా వదిలేశారని అన్నారు. కంకర డస్ట్ పోసి వదిలేయటంతో భారీ వాహనాలు వచ్చినప్పుడు దుమ్ము లేచి ప్రయాణికులు, గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అధికారులు స్పందించి రోడ్డు పనులు పూర్తిచేయాలని లేనట్లయితే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

పెనుబల్లి, నవంబర్ 26: మండలంలో రూ.54 లక్షల నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు మంగళవారం ఎమ్మెల్యే మట్టా రాగమయి శంకుస్థాపన చేశారు. మండాలపాడు గ్రామంలో పశువుల షెడ్‌కు శంకుస్థాపన చేశారు. కల్లూరు, పెనుబల్లి ఏఎంసీ చైర్మన్ , ఈజీఎస్ అధికారులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్‌అసిస్టెంట్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

కొణిజర్ల, నవంబర్ 26: మండలంలోని 40 మంది లబ్ధిదారులకు తని కెళ్ల రైతువేదికలో కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ మంగళవారం పంపిణీ చేశారు. తనికెళ్లలో పల్లె దవాఖానాను ప్రారంభించారు. వైరా- ఖమ్మం, పల్లిపాడు- ఏన్కూరు రోడ్డుకు అనుసంధానమయ్యే బీటీ రోడ్డుకు ఆయన శంకుస్థాపన చేశారు.

కారేపల్లిలో..

కారేపల్లి, నవంబర్ 26: మండల పరిధిలోని విశ్వనాథపల్లిలో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ మంగళవారం ప్రారంభించారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.14లక్షలతో నిర్మిస్తున్న అంతర్గత సీసీ రోడ్లు, రూ.12లక్షలతో అంగన్‌వాడీ కేంద్ర భవన నిర్మాణ పనులకు సంబంధించి శిలాఫలాకానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.

వైరా మండలంలో..

వైరారూరల్, నవంబర్ 26: మండలంలోనికేజీ సిరిపురం గ్రామంలో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి, విప్పలమడకలో పంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మంగళవారం శంకుస్థాపన చేశారు. పాలడుగు గ్రామంలో సీసీ రోడ్డును ప్రారంభించారు.

సమస్యలు పరిష్కరించాలని నిరసన

కారేపల్లి, నవంబర్ 26: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కారేపల్లి కేజీబీవీ సిబ్బంది మంగళవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఝాన్సీ సౌజన్య మాట్లాడుతూ.. సమగ్ర శిక్షణ ఉద్యోగులను క్రమబద్ధీకరించి తక్షణమే పే స్కేల్ అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో వసంత సమీరకౌసిక్, శ్రీలత, విజయ, మమత, లక్ష్మి, ఝాన్సీ, కోటమ్మ, మరియమ్మ, పార్వతి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీలో అడిగిన ప్రతీ ఒక్కరికీ పని

కూసుమంచి, నవంబర్ 26: ఉపాధిహామీలో ప్రతి ఒక్కరూ వంద రోజుల పని దినాలు పూర్తి చేయాలని, అడిగినప్రతీ ఒక్కరికీ పని కల్పిస్తామని డీపీవో ఆశలత అన్నారు. మంగళవారం మండలంలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించారు. కూసుమంచి గంగదేవి చెరువు వద్ద కూలీలతో మాట్లాడుతూ ఉపాధి పనులను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో డీఎల్‌పీవో రాంబాబు, ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీఈవో రామచందర్‌రావు, ఈసీ కరుణ, పంచాయతీ కార్యదర్శి నీరజ పాల్గొన్నారు.

రేపు జిల్లాస్థాయి చెకుముకి టాలెంట్ టెస్టు

ఖమ్మం, నవంబర్ 26: ఈ నెల 28న ఉదయం 10 గంటలకు ఖమ్మంలోని నయా బజార్ ప్రభుత్వ పాఠశాలలో జిల్లాస్థాయి చెకుముకి టాలెంట్ టెస్టు నిర్వహించనున్నట్లు జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు వీ. మోహన్, ప్రధాన కార్యదర్శి రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయి విజేతలు జిల్లాస్థాయి టాలెంట్ టెస్టుకు నిర్ణీత సమయంలోపు చేరుకోవాలని సూచించారు.

మోదీ దిష్టిబొమ్మ దహనం

ఎర్రుపాలెం, నవంబర్ 26: ప్రధాని నరేంద్రమోదీకి, పారిశ్రామిక వేత్త ఆదానిల మధ్య కొనసాగుతున్న స్నేహ సంబంధాలు దేశ చరిత్రలో ఎన్నడూ జరగలేదని, ఆదానికి ఆస్తులు కట్టబెట్టడం కోసమే మోదీ పనిచేస్తున్నారని సీపీఎం జిల్లా కమ